కవిత అరెస్ట్ దుర్మార్గపు చర్య

- బీజేపీ కనుసన్నల్లోనే అరెస్ట్
- బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కల్వకుర్తి, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అన్యాయంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, బీఆర్ఎస్ నాయకుడు ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలో పెద్దఎత్తున కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ద హనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఉప్పల వెంకటేశ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఈడీ, ఐటీ శాఖలు పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాజకీయంగా దెబ్బతీయడానికి కేంద్రం ఈడీ, సీబీఐ, ఐటీవంటి శాఖలను వాడుకుంటుందని మండిపడ్డారు. ఈడీ దాడులతో బీఆర్ఎస్‌ను దెబ్బతీయలేరని వారు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీని అణిచివేయాలని కుట్ర పన్నారని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల ముందు అడ్డదారిలో కవితను అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు దశరథ్‌నాయక్, అనురాధ, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, వెంకటేశ్, నరసింహ, గోవర్ధన్, జ్యోతయ్య, గోపాల్‌నాయక్, పావనీ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం

- మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్

అచ్చంపేట, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికమని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకొని రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టుచేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజ లు ఆ పార్టీలకు తగి న గుణపాఠం చెప్పేందు కు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కౌ న్సిలర్ రమేశ్ రావు, శంకర్‌మాదిగ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్ర

ఊర్కొండ, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను అక్రమఅరెస్టు చేయడం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రేనని ఉర్కొండపే ట మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్ అన్నారు. శనివా రం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిన్న హైదరాబాద్‌కు మోదీ, ఈడీ ఒకేసారి రావడంలో ఆంతర్యమేమిటన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ సరికాదు

అమ్రాబాద్, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని అమ్రాబాద్ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు ఎర్రనాసర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల ముందు రాజకీయ కక్షతోనే కవితను అరెస్టు చేశారన్నా రు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

బిజినేపల్లి, మార్చి 16: కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుతో విడుదల చేశారు. అరెస్టుచేసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీమార్కెట్‌కమిటీ చైర్మన్ కుర్మయ్య, మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ బాలరాజ్‌గౌడ్, ఎంపీటీసీలు విజయ్, బాలస్వామి ఉన్నారు.

గులాబీ నేతల అరెస్టు

తిమ్మాజిపేట, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేయాడాన్ని నిరసిస్తూ ఆందోళనకు సిద్ధమైన మండల బీఆర్ఎస్ నాయకులను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు గంటకు పైగా స్టేషన్‌లో ఉంచిన వారిని వ్యక్తిగత పూచికత్తుపై వదిలిపెట్టారు. వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీసర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు కాళ్ల నవీన్, శివ పాల్గొన్నారు.

కల్వకుర్తి పాలమూరు చౌరస్తాలోని రసనతె లుపుతున్నబీఆ ర్ఎస్ శ్రేణులు

బిజినేపల్లిలో పోలీసులుఅరె స్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేటపీ ఎస్‌లోబీఆ ర్ఎస్‌నా యకులు

స్థానికులతో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లికృష్ణారావు

కొల్లాపూర్ సుందరీకరణకు చర్యలు

- ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, మార్చి 16: కొల్లాపూర్ పట్టణాన్ని అన్ని హంగులతో సుందరీకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లికృష్ణారావు మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మంత్రి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, ఏఈ సాయి రాంతో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలను తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయం ఆవరణలో చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో అక్కడక్కడ ధ్వంసమైన సీసీరోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సత్వరమే పను లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీయూఎఫ్ఐడీసీ , స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ కింద కేటాయించిన నిధులతో గుర్తించిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న కల్యాణమండపం పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

బాధిత కుటుంబానికి గువ్వల పరామర్శ

కుటుంబ సభ్యులను ఒదారుస్తున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట, మార్చి 16: బల్మూర్ మండల కేంద్రానికి చెందిన డ్యాగ హరికృష్ణ హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శనివారం దవాఖానకు వెళ్లి హరికృష్ణ పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఒదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

జాతీయ లోక్ అదాలత్ 15,100 పరిష్కారం

లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్నజి ల్లా జడ్జి రాజేష్‌బాబు

- జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, మార్చి 16: జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైనట్లు జిల్లా జడ్జి రాజేశ్‌బాబు తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 15,100 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులను రాజీ చేసుకోవడం వల్ల కక్షిదారులకు ఆర్థిక భారం, కోర్టు చుట్టూ తిరగడం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సబిత, మౌనిక, మమతారెడ్డి, శ్రీనిధి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 16: పట్టణంలోని కోర్టులో శనివారం జూనియర్ సివిల్ జడ్జి ఆర్వీఎస్ఎస్ మిథున్‌తేజ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నగుంటి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో మొత్తం 1,127కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యాయి. ఈ కార్యకరమంలో న్యాయవాదులు కురుమూర్తి, మోహన్‌లాల్ , శివారెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS09EF3371	MARUTISWIFT DZIRE - VDI BSIV	2015

పై వాహనం తేది : 19-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS12UD4635	AL 2518T IL TIPPER BSIII	2014

పై వాహనం తేది : 21-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, పెద్ద అంబర్‌పేట, హైదరాబాద్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. సెల్ 9542518656

WANTED TEACHING & NON-TEACHING STAFF
Wanted Senior & Junior Lecturers to teach (Inter + EAPCET + NEET + Jee mains) for the following subjects specified. Salary is negotiable for the experienced and deserving candidates.

Subject	No.of posts	Subject	No. of posts	Non - Teaching staff
English	02	Physics	03	Tutors - 04
Telugu	01	Chemistry	03	Male wardens - 04
Sanskrit	01	Botany	01	Female wardens - 04
Maths	04	Zoology	01	Compter Operator- 01
Commerce	01	Economics	01	
		Civics	01	

Send your resume to the Principal or email: cvraman96@gmail.com or Whatsapp : 9010657875, 8686002333 on or before 25-03-2024.
C V RAMAN JUNIOR COLLEGE WANAPARTHY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యాశాఖ జేడీ వెంకటనర్సమ్మ
- వెల్దండలో పరీక్ష కేంద్రాలు తనిఖీ

వెల్దండ మోడల్ పాఠశాలలో పరీక్ష కేంద్రాన్నిప రిశీలిస్తున్నజేడీ వెం కటనర్సమ్మ

వెల్దండ, మార్చి 16 : రేపటినుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ జేడీ వెంకటనర్సమ్మ ఆదేశించారు. శనివారం మండల కేం ద్రం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మో డల్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు, గదులను ఆ మె పరిశీలించారు. వసతులు, విద్యార్థుల సం ఖ్యను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం ఇన్విజిలేటర్లతో మాట్లాడారు. ఉదయం 8:50 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఇవ్వొద్దన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ పుష్పలతకు ఆమె ఆదేశించారు. మోడల్ పాఠశాలలో కంప్యూటర్ గది, హెల్త్‌కేర్ గదిని ఆమె తనిఖీ చేసి పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రెండుపరీక్షా కేంద్రాల్లో మొత్తం 361మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు , సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, మార్చి 16: మండలంలో సోమవారం నుంచి జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు రాంసింగ్, నరేందర్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 279 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 168 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.ఆలస్యమైతే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడరని వారు తెలిపారు. పరీక్ష సమయంలో రెండు కేంద్రాల చూట్టు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని నిర్వహకులను ఆదేశించారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్, మార్చి 16: పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు డీఈ వో గోవిందరాజులు తెలిపారు. శనివారం ఆ యన పట్టణంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొత్తం 10,526 మంది విద్యార్థుల పరీక్ష రాయనున్నారన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 59 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉద యం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గం టల వరకు పరీక్ష జరగనుందన్నా రు. ఫిజిక్స్, బయోలజికల్ సైన్స్‌పరీక్ష ఉదయం 11 గంటలకు ఉంటుందన్నారు.

9.35 గంటల వరకే అనుమతి

పరీక్ష ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కానుండగా విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచి 9:35 గంటల వరకు పరీక్షా హాల్‌లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. 9.30 గంటల వరకే సమయం ఉన్నా ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్ష హాల్లోకి అనుమతించాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంటనుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలు, ఫ్యాన్లు, తాగునీరు, టాయిలెట్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

విద్యార్థులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని 7702775340 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చన్నారు.

జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న డీఈవో

హాల్ టికెట్లు ఇవ్వకుంటే చర్యలు

పదో తరగతి విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, ఇతర కారణాలతో యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని విద్యార్థులు తమ హాల్ టికెట్లను www.bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది కాపీయింగ్‌ను ప్రోత్సహించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని, ఎవరైనా అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు.

వైభవంగా రథోత్సవం

కల్వకుర్తి రూరల్, మార్చి 16 : మండలంలోని మార్చాలలో శనివారం త్రికూట దేవాలయం వద్ద వెంకట నృసింహశివాలయం గ్రామస్తులు రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు ఆలయం వద్ద ఉన్న రథాన్ని వివిధ పుష్పాలతో అలంకరించి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని పురవీధులగూండా రథాన్ని ఊరేగిం పు నిర్వహించారు. భక్తులు కోలాటాలు భజనలు చేసుకుంటూ మంగళహారతులు ఇచ్చారు.

సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కల్వకుర్తి రూరల్, మార్చి16 : గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకట్రాములు అన్నారు. శనివారం మండలంలోని వేపూర్, బెక్కర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీలను సందర్శించి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం అమలయ్యేలా చూడాలి

కొల్లాపూర్, మార్చి 16: విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25శాతం రిజర్వేషన్ సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బచ్చలకూర బాలరాజు ఆధ్వర్యంలో శనివారం మంత్రి జూపల్లికృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామన్నమాదిగ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు మేకలు పంపిణీ

కొల్లాపూర్ రూరల్, మార్చి 16: కొల్లాపూర్ మండలం అమరగిరి చెంచు గుడెంలోని చెంచులకు శనివారం హైదరాబాద్‌కు చెందిన నిర్మన్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ మేకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ చెంచులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని 17 కుటుంబాలకు నాలుగు మేకల చొప్పున పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో బర్మల మల్లయ్య, కుడుముల దేవమ్మ పాల్గొన్నారు.

పాఠాలు బోధించిన ఎంపీడీవో

కల్వకుర్తి రూరల్, మార్చి 16 : మండలంలోని బెక్కర ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో వెంకట్రాములు విద్యార్థులకు పాఠాలను బోధించారు. శనివారం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి తరగతి గదులను, వసతులను పరిశీలించారు.

నాయకుల అరెస్ట్

బిజినేపల్లి, మార్చి 16: జిల్లా కేంద్రంలో పీఎం నరేంద్రమోదీ బహిరంగసభను అడ్డుకుంటామని పిలుపునివ్వడంతో శనివారం పోలీసులు ఐఎన్‌టీయుసీ నాయకులను అరెస్టుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ పీఎం నాగర్‌కర్నూల్‌లో అడుగుపెట్టే హక్కు లేదన్నారు. అరెస్టైన వారిలో సత్యం, ప్రభాకర్, బాలరాజు, రాములు ఉన్నారు.

కష్టపడి చదుకోవాలి

తాడూరు, మార్చి 16 : విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అల్లాపూర్ యూపీఎస్ విద్యార్థులకు దాతల సాకారంతో శనివారం ఎగ్ బిర్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు దాతల సాకారంతో ఎగ్, చికెన్‌బిర్యాన్ని అందజేస్తామన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

- హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ బంధువుల ఆరోపణ
- కేసునమోదు చేసుకొని విచారణ చేపట్టిన పోలీసులు

పెంట్లవెల్లి, మార్చి16 : మామిడితోటలో పనికి చేరిన మహిళా తోటలో అనుమాస్పదంగా మృతి చెందిన ఘటన మండలంలోని శింగవరం గ్రామ సమీపంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై రామన్‌గౌడ్ కథనం మేరకు బల్మూరు మండలం గుడిపల్లికి చెందిన చెంచు బక్కమ్మ(35) భర్త లింగస్వామితో కలిసి 2 నెలల క్రితం జటప్రోల్ గ్రామానికి చెందిన మామిడి వ్యాపారులు తెలుగు దర్గయ్య, ఆశన్నకు చెందిన మామిడి తోటలో పనికి చేరారు. గురువారం మధ్యాహ్నం బకమ్మ కనిపించక పోవడంతో భర్త లింగస్వామి తోటలో వెతికినా కనిపించక పోవడంతో స్వగ్రామానికి వెళ్లింటదని బావించి, హైదరాబాదులో చదువుకుంటున్న కూతురును తీసుకురావడానికి వెళ్లాడు. కూతురుని తీసుకొని శనివారం మామిడి తోటకు రాగా భార్య మామిడి చెట్టుకు ఉరెసుకొని కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ ఘటనపై భర్త లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేపట్టినట్టు ఎస్సై తెలిపారు. కాగా బక్కమ్మను మామిడి తోట యజజమానులే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించారని ఆరోపిస్తూ నాయ్యం జరిగే వరకు పోస్టుమార్టం నిర్వహించ నీయమని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. దీంతో జటప్రోల్ గ్రామానికి చెందిన పెద్దలు మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి రాజీ కుదిరించినట్లు సమాచారం.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

రామాజీపల్లిలోధ్వజస్తంభంప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, మార్చి16: మండలంలోని రామాజీపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శనివారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని పూజలు చేశారు. అంతకుముందు ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యు లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, మధనాచారి, తిరుపతయ్య, వెంకటయ్య, గోవర్ధన్, రంగయ్య పాల్గొన్నారు.

బక్కలింగయ్యపల్లిలో నీటి ఎద్దడి

బక్కలింగయ్యపల్లిలో ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నా దృశ్యం

- పట్టించుకోని అధికారులు

అచ్చంపేటరూరల్, మార్చి16: మండలంలోని ఏజెన్సీ గ్రామం బక్కలింగయ్యపల్లిలో వారం రోజులుగా నీటి ఎద్దడి నెలకొన్న దని గ్రామస్తుడు కేతావత్ రాము తెలిపారు. ప్రత్యేకాధికారి ఆశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్ నాయక్‌లకు తెలిపినా వారు స్పందించడం లేదన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరా యం ఏర్పడడంతో గ్రామంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించకుంటే గిరిజనులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఆర్టీసీబస్సు, ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం

వెల్దండ మార్చి 16 : ఆర్టీసీబస్సు, ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొట్రగేటువద్ద చోటు చేసుకున్నది. వివరాల్లోకెళ్తే.. శనివారం మండలంలోని ఎంగంపల్లికి చెందిన సంపత్‌కుమార్ (32) ఆటో హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వేగంగా ఢీకొట్టడంతో సంపత్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య ఉన్నట్లు తెలిపారు.

కస్తూర్బా ఉద్యోగులకు బేసిక్‌పే అమలు చేయాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 16: కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు బేసిక్‌పే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

స్వయంపాలన

పెద్దకొత్తపల్లి, మార్చి 16: మండలంలోని నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

బిజినేపల్లి, మార్చి 16: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని పాలెం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి అన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామంలో పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా శిబిరం నిర్వహించారు.